

వీర్నపల్లి: ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు



ఎల్లారెడ్డిపేట: ప్రమాణ స్వీకారం చేస్తున్న బొప్పాపూర్ ఏఎంసీ పాలకవర్గ సభ్యులు

# కొలువుదీరిన మార్కెట్‌కమిటీ పాలకవర్గాలు

- **శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**
- **రైతులకు మెరుగైన సేవలందించాలి: నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి**




గంభీరావుపేట: మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

*సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గంభీరావుపేట, పోతుగల్, బొప్పాపూర్, వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీల నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. గంభీరావుపేట చైర్మన్‌గా కొత్తింటి హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్‌గా గోగు లింగంయాదవ్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ చైర్మన్‌గా ఎలుసాని మోహన్, ఉపాధ్యక్షుడిగా బందారపు బాల్‌రెడ్డి, ముస్తాబాద్ మండలం పోతుగల్ చైర్మన్‌గా అక్కరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా నాగుల శ్రీనివాస్, వీర్నపల్లి చైర్మన్‌గా గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్‌గా భూక్యా తుల సీరాంతోపాటు డైరెక్టర్లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్యతోపాటు ప్రజాప్రతినిధులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. రైతులు మెరుగైన సేవలందించాలని సూచించారు.*

***- గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/వీర్నపల్లి, అక్టోబర్ 4***

గంభీరావుపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ గోగు లింగంయాదవ్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, నాడు దండుగ అనుకున్న వ్యవసాయం.. నేడు సీఎం కేసీఆర్ సారథ్యం పండుగలా నడుస్తుందన్నారు. వానకాలంలో 65లక్షల ఎకరాలల్లో వరి సాగు చేస్తున్నారని, అన్ని రకాల పంటలు కలిపి కోటీ65లక్షల ఎకరాల్లో సాగు అవుతున్నాయన్నారు. తొమ్మిదేండ్లలోనే సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడంతో రాష్ట్రంలో సాగునీటికి డోకా లేకుండాపోయిందన్నారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండాలని నూతన పాలకవర్గానికి సూచించారు. వేడుకల్లో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్ కటకం శ్రీధర్, వైస్ ఎంపీపీ దోసల లత, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామాంజగౌడ్, నాయకులు వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, కొత్తింటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

- ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా ఎలుసాని మోహన్, వైస్ చైర్మన్‌గా బందారపు బాల్‌రెడ్డి, డైరెక్టర్లుగా గంట బాలాగౌడ్, బద్దిపడిగె దేవేందర్‌రెడ్డి, బొమ్మనవేని సత్యం, నమిలికొండ నర్సింహులు, భూక్యా అమూనా, మేడిశెట్టి శ్రీనివాస్, తాడ ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, బోనాల శ్రీధర్, గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, మెండె శ్రీనివాస్, బండ సతీశ్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, నాయకులు గోవర్ధన్‌గౌడ్, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.
- వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్‌గా భూక్యా తులసీరాం, డైరెక్టర్లుగా బండి మహేందర్, భూక్యా రాజు, గుగులోత్ రమేశ్, గంగధారి రాజు, పొన్నం దేవరాజు, కడవ లక్ష్మీరాజం, పెంట దేవరాజు, ఆకుల సత్యం, భూక్యా దర్సింగ్, లోకుర్తి లక్ష్మి, బండ సుదర్శన్, డప్పుల లింగం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఎంపీపీ మాలోత్ భూల, జడ్పీటీసీలు గుగులోత్ కళావతి, చీటి లక్ష్మణ్‌రావు, వీర్నపల్లి, సిరిసిల్ల ఆర్‌బీఎస్ మండల కన్వీనర్లు ఎడ్ల సాగర్, ఒజ్జెల అగ్గిరాములు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సెస్ డైరెక్టర్లు మాడ్గుల మల్లేశం, వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ ఉచ్చిడి మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు అందె సుభాష్, కొండ రమేశ్‌గౌడ్, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, ఎంపీడీవో నరేశ్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ శ్రేణులు ఉన్నారు.
- ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అక్కరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా నాగుల శ్రీనివాస్, డైరెక్టర్లు కొత్తపల్లి నారాయణ, బొమ్మెన ఆంజనేయులు జూకంటి ప్రమోద్‌రావు, జింనుక మల్లేశం, రొడ్డ దేవదాస్, ముషికం దేవయ్య, బొయినిపల్లి రామారావు, అన్నమనేని సునంద, దుద్దెడ రాజు, ముక్క మల్లయ్యతోపాటు పోతుగల్ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, పోతుగల్ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, వెల్మల హన్మంతరారెడ్డి, పొట్లపల్లి వినయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గాన్ని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, బీఆర్‌ఎస్ నేతలు కొమ్ము బాలయ్య, ఏనుగు విజయరామారావు, సర్వర్‌పాషా, మేర్గు యాదగిరిగౌడ్, వెంకట నర్సింగరావు, జెల్ల వెంకటస్వామి, సాదుల్‌పాషా, దమ్మ రవీందర్‌రెడ్డి, దేవయ్య, ఈడుగురాళ్ల సంతోష్, పారిపెల్లి శ్రీనివాస్, బాలకిషన్, ఎంపీడీవో రమాదేవి, పీఆర్ డీఈ, ఏఈ, తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



ముస్తాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, పాల్గొన్న ప్రజాప్రతినిధులు



సేవాలాల్ తండా గ్రామంలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న నాయకులు

## పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

ముస్తాబాద్, అక్టోబర్ 4: ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పెన్నిధి అని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారు పలు గ్రామాల్లో మహిళలకు ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులతో కలిసి పంపిణీ చేశారు. ఆడబిడ్డలందరికీ బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు వారు చెప్పారు.

## ఐటీఐలో ఐదో విడుత వాక్ ఇన్ అడ్మిషన్లు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 4: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో వాన్ ఇన్ పద్ధతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళశాల ప్రిన్సిపల్ కనకయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24/25 సంవత్సరానికి గానూ ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో (https://iti.telangana.gov) రిజిష్టర్ చేసుకొని, కళాశాలలో ఆప్షన్ పెట్టుకుని ఈ నెల 8లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటీఐ సిరిసిల్ల కళాశాలలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, మెకానిక్ వెహికిల్, వెల్డర్, మెకానిక్ డీజిల్ ట్రేడ్స్‌లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ఆప్షన్ పెట్టుకున్న వారంతా సర్టిఫికెట్లతో ఈ నెల 9న హాజరు కావాలని సూచించారు. మెరిట్ ఆధారంగా వాక్ ఇన్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో సీట్లు కేటాయించామన్నారు. ఐదో దశ వాక్‌అన్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామాల్లో సకల సౌకర్యాలు

- **జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక**



హరిదాస్‌నగర్‌లో ప్రగతి ప్రాంగణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 4: గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక పేర్కొన్నారు. బుధవారం హరిదాస్‌నగర్‌లో ప్రగతి ప్రాంగణానికి భూమిపూజ చేశారు. మునుపెన్నడూ జరుగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలోనే చేసి చూపించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ తెడ్డు అమృత, ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం, నాయకులు సిరికొండ నాగరాజు, జంగిటి సత్తయ్య, కర్ల శేఖర్, ఉప్పుల రాజిరెడ్డి ఉన్నారు.

## 'ఓపెన్'లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

సిరిసిల్ల, అక్టోబర్ 4: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2023–24 సంవత్సరానికి గానూ పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈ నెల 13 వరకు పొడిగించినట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత పత్రాలను ఓపెన్ స్కూల్ కేంద్రంలో అందించాలని ఆయన సూచించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సుధాకర్

ఇల్లంతకుంట, అక్టోబర్ 4: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సుధాకర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారికి బ్యాంకు సమాచారం, ఆధార్‌కార్డు, ఓటీపీ వివరాలు, చెప్పవద్దన్నారు. సైబర్ నేరానికి గురయితే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. యువత అప్రమత్తంగా ఉంటూ స్థానికులను కూడా అప్రమత్తంగా ఉంచాలన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, పోలీస్ సిబ్బంది తిరుపతి, మధు, లక్ష్మీనారాయణ, జీవన్ ఉన్నారు.

## కేసీఆర్ పాలనలో సమగ్రాభివృద్ధి

వీర్నపల్లి, అక్టోబర్ 4: కేసీఆర్ పాలనలో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు, కంచర్లలో మాల సంఘ భవనాల వద్ద జడ్పీ నిధులతో రెండు బోరుబావి తవ్వకం పనులను పరిశీలించారు. రానున్న ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ పాటి దినకర్, ఉపసర్పంచ్ బోయిని రవి, ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, నాయకులు లింబాద్రి, రజినీకాంత్, కుల సంఘం సభ్యులు ఉన్నారు.

## ఉత్సవ కమిటీ నియామకం

ఇల్లంతకుంట, అక్టోబర్ 4: మండల కేంద్రంలో దేవీనవరాత్రోత్సవాల ఉత్సవ కమిటీని బుధవారం యువజన సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవి ఉత్సవ హిందూవాహిని కమిటీ అధ్యక్షుడిగా మామిడి రాజు, ప్రధాన కార్యదర్శిగా నార్ల రాంకిషన్ ఎన్నికయ్యారు. ఇక్కడ ఉప్పల అమర్, కూనబోయిన బాలరాజు, వినయ్, ప్రదీప్‌రెడ్డి, రాజు ఉన్నారు.